క్లుప్తంగా

ఘనంగా శ్రీచక్ర సిరిజ్యోతి పూజలు


పూజలు చేస్తున్న మహిళలు

శ్రీకాకుళం కల్చరల్: బలగ నాగావళి తీరంలో ఉన్న బాలాత్రిపుర కాలభైరవపీఠం దేవాలయంలో ఆషాఢ శుద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీచక్రరూపేన సిరిజ్యోతి పూజలు గురువారం ఘనంగా జరిగాయి. పీఠం నిర్వాహకులు గణేష్ గురుజీ ఆధ్వర్యంలో మహిళలు శ్రీచక్రంపై దీపాలు వెలిగించారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు



శ్రీకాకుళం రూరల్ : సిద్ధిపేటకు వెళ్లే దారిలో రెండు విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. ఒక దానికొకటి సపోర్టుగా వీటిని నిలబెట్టారు. వీటి నుంచి వెళ్తున్న విద్యుత్ వైర్లు సైతం చెట్ల కొమ్మలను తాకుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

మహనీయుడు మెహర్‌బాబా


మెహర్‌బాబా దర్బార్‌ను దర్శించుకుంటున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: అవతార్ మెహర్‌బాబా తన 40వ ఏట నుంచి మౌనంగా ఉంటూ ఎన్నో సందేశాలు ఇచ్చారని, ఆయన మౌనం ప్రారంభించి నేటికి వంద సంవత్సరాలు పూర్తయ్యాయని మెహర్ విద్యావిహార్ ప్రిన్సిపాల్ వాహినీపతి కామేశ్వరరావు అన్నారు. గురువారం పాఠశాలలో మెహర్ దర్బార్ ఏర్పాటు చేశారు. వందమంది భక్తులు హాజరై బాబా పాదుకలు, వస్తువులను దర్శించుకున్నారు. కత్తెరవీధి, పాతశ్రీకాకుళంలోని మెహర్‌బాబా మందిరాలలోనూ మౌనదినం నిర్వహించారు.

సీడ్ డ్రిల్ విధానమే మేలు


యంత్రం వద్ద అధికారులు, రైతులు

రణస్థలం: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్ సీజన్‌లో వరి నాట్లు ఆలస్యం అవుతున్న ప్రాంతాల్లో రైతులు విత్తనాలు, ఎరువు ఒకేసారి వేసి సీడ్ డ్రిల్ యంత్రంతో సాగు చేయడం లాభదాయకమని డాక్టర్ రెడ్డీస్ సీనియర్ ప్రాంతీయ మేనేజర్ పి.తవిటినాయుడు అన్నారు. మండలంలోని వెంకటేశ్వర కాలనీలో క్షేత్రస్థాయిలో యంత్రాలతో నాట్లు వేయడం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధానంతో సుమారు రూ.ఆరు వేల ఖర్చు ఆదా చేసుకోవచ్చన్నారు. యంత్రంతో నేరుగా విత్తడం వల్ల గాలి, వెలుతురు బాగా తగిలి చీడపీడల సమస్య తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్త ఎస్పీ నారాయణరావు, సీహెచ్ ప్రసాద్, రైతు మిత్రలు పాల్గొన్నారు.

వసతి గదులకు శంకుస్థాపన

ఎచ్చెర్ల : విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు తెలిపారు. గురువారం లావేరు మండలం మురపాక కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో ఎస్ఎస్‌సీ నిధులు రూ.2.12 కోట్లతో నిర్మించనున్న అదనపు వసతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌సీ అడిషనల్ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ ఎస్.శశిభూషణరావు, ఏపీడీ ఉమామహేశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు ముప్పిడి సురేష్‌కుమార్, పిన్నింటి మధుబాబు, రాజాపంతుల ప్రకాశరావు, నాయకులు జల్లేపల్లి జనార్ధన, మడ్డి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రణస్థలం: ఎర్రవరం సబ్ స్టేషన్ పరిధిలోని తెప్పలవలస ఫీడర్ మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఈఈ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. తెప్పలవలస, సీతారాంపురం, నీలంపేట, చినపట్నానపేట, చిల్లపేట గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నారీశక్తిపై అవగాహన

రణస్థలం: సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న వేధింపులపై మహిళా ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద సూచించారు. ఈ మేరకు గురువారం పైడిభీమవరం పారిశ్రామికవాడలోని డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ పరిశ్రమలో నారీ శక్తి పేరిట అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జె.ఆర్.పురం సీఐ ఎం.అవతారం, ఎస్ఐ ఎస్.చిరంజీవి, డాక్టర్ రెడ్డీస్ యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

మొక్కజొన్నపై మక్కువ

- జి.సిగడాంలో ఏటా పెరుగుతున్న సాగు విస్తీర్ణం
- తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు


మొక్కజొన్న పంట


విస్తారంగా సాగు చేస్తున్న మొక్కజొన్న

జి.సిగడాం : మొక్కజొన్న సాగుపై రైతులు మక్కువ చూపిస్తున్నారు. ప్రధానంగా మెట్టు ప్రాంతాల్లో వేరుశనగ బదులుగా ఎక్కువ మంది రైతులు మొక్కజొన్నను పండించేందుకే ఆసక్తి కనబరుస్తున్నారు. జి.సిగడాం మండలంలోని 30 గ్రామాల్లో సుమారుగా ఆరు వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగుచేస్తున్నారు. సీతంపేట, గేదెలపేట, నక్కపేట, పెంట, పాలఖండ్యాం, జాడ, డీఆర్‌వలస, బాతువ, నడిమివలస, జాడ, దేవరవలస, వెలగాడ, గెడ్డకంచరాం, ముషినివలస, వెంకయ్యపేట, జగన్నాథవలస, జి.సిగడాం తదితర గ్రామాల్లో ఏటా పంట విస్తీర్ణం పెరుగుతోంది. వాతావరణం అనుకూలిస్తే ఎకరాకు సుమారు 28 నుంచి 35 బస్తాల వరకు దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. పంట సాగుకు ఎకరాకు ఐదువేల రూపాయలు ఖర్చువుతుందని అంటున్నారు. వరితో పోల్చితే రైతులు ఎటువంటి కష్టం లేకుండా అధిక దిగుబడులు సాధించే అవకాశముందని చెబుతున్నారు.

సూచనలు తప్పనిసరి..

మొక్కజొన్న పంటలు సాగు చేసేటప్పుడు రైతులు వ్యవసాయ శాఖాధికారుల సూచనలు, సలహాలు పాటిస్తున్నారు. నిర్దేశిత సూచనలు పాటిస్తుండటంతో అధిక దిగుబడితో పాటు మంచి రాబడులు సాధిస్తున్నారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి పొందుతున్నారు.

ఆధునిక పద్ధతులు మేలు..



మొక్కజొన్న సాగులో రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలి. ఎప్పటికప్పుడు గ్రామాల్లోకి వెళ్లి రైతులకు సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నాం. ఆధునిక పద్ధతులతో సాగు చేస్తే మంచి దిగుబడులు సాధించవచ్చు.

– బెండి బాబ్జీ, మండల వ్యవసాయాధికారి, జి.సిగడాం

గురువులకు సత్కారం


అవధాని చంద్రశేఖరశర్మను సత్కరిస్తున్న పీఠం నిర్వాహకులు


ఉపనిషన్మందిరంలో వ్యాసపూర్ణిమ వేడుకలు


ప్రసాదరావుశర్మ దంపతులకు సత్కారం


బలగలో గణేష్ గురూజీకి పాలతో అభిషేకం


సుసరాపు లక్ష్మీగణపతి శర్మ దంపతులకు సత్కారం


శ్రీకాంత్ శిష్యబృందానికి సత్కారం


ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన


శ్రీకాకుళం కల్చరల్: గురుపౌర్ణమిని పురస్కరించుకుని బలగ బాలత్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో నిర్వాహకులు గణేష్ గురుజీని భక్తులంతా ఘనంగా సత్కరించారు. గురువును నాగావళి నదీ జలం, పాలు, పెరుగు, పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి, పాదపూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

- ఉపనిషన్మందిరంలో వ్యాసపూర్ణిమ, గురుపూర్ణిమ సందర్భంగా వ్యాస, శంకర, దక్షిణామూర్తి, దత్తాత్రేయ, కంచి పరామాచార్య చిత్రపటాల వద్ద పుష్పాలను ఉంచి నివాళులు ఘటించారు. కార్యక్రమంలో ఎస్.నారాయణమూర్తి, కోమలరావు, నరసింహమూర్తి, ప్రసాదరావు, పట్నాయిక్, బాబూరావు, విశ్వేశ్వరరావు, ఈశ్వరరావు, తాడు, జోగారావు, సరస్వతి, వాసు, లక్ష్మీ పాల్గొన్నారు. .
- గుజరాతిపేట రాజరాజేశ్వరీ మహాత్రిపురసుందరి పీఠంలో వేద దక్షిణామూర్తి ఆవరణార్చనలు జరిగాయి. అవధాని చంద్రశేఖరశర్మను వ్యాస పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమంలో పీఠం నిర్వాహకులు పెంట రామచంద్రశేఖర శర్మ, వశిష్ఠ కార్తికేయ శర్మ, గుమ్మానగేష్ పాల్గొన్నారు.
- గుజరాతిపేట బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విద్యా ఉపాసకులు ఉలిమిరి ప్రసాదరావు శర్మ దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పన్నాల నర్సింహమూర్తి, దూసి నాగేశ్వరరావు, నేరేళ్ల సుబ్రహ్మణ్యం, మర్లపాటి కుమార్, నేరేళ్ల సాయి విజయకుమార్, ధర్మముళ్ల ఫణీంద్ర, కస్తూరి సంతోష్,డి.ప్రసాద్, గాయత్రి, దూసి కామేశ్వరి, పెంట కిరణ్‌శర్మ, గన్నవరపు వెంకటకృష్ణారావు, పాల్గొన్నారు.
- స్థానిక ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో తరుణి కృష్ణ ధార్మిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో రాజరాజేశ్వరీ సంగీత విద్యాలయం వ్యవస్థాపకులు సుసరాపు లక్ష్మీగణపతి శర్మ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాయులీన విద్వన్మణి బిరుదుతోసత్కరించారు.
- ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో డాక్టర్ రఘుపాత్రుని శ్రీకాంత్ శిష్యబృందం గురువందనం కార్యక్రమం నిర్వహించారు. పెదపాడులో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సెంటర్‌లో గురుపూర్ణిమ వేడుకలు జరిగాయి. అదే విధంగా, నగరానికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు మణిపాత్రుని నాగేశ్వరరావును ఇప్పిలి ప్రాథమిక పాఠశాలలో సత్కరించారు.

గురుపౌర్ణమి శోభ


శ్రీకాకుళం కల్చరల్: సాయి దర్బార్‌లో బాబాకు అలంకరణ


శ్రీకాకుళం కల్చరల్: నక్కవీధిలో షిరిడీసాయికి పూజలు



శ్రీకాకుళం కల్చరల్: సాయిగిరిపై బాబాను దర్శించుకుంటున్న భక్తులు


శ్రీకాకుళం కల్చరల్: దమ్మలవీధిలో బాబాకు పూజలు


శ్రీకాకుళం కల్చరల్: విశాఖ-బీ కాలనీలో షిరిడిసాయికి పూజలు


శ్రీకాకుళం కల్చరల్: మొండేటివీధిలో బాబాకు కిరీటంతో అలంకరణ


ఎచ్చెర్ల: కుంచాలకూర్మయ్యపేటలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


గార: బూరవిల్లి షిర్డీసాయిబాబా ఆలయంలో భక్తులు


గార: జొన్నలపాడు కాలనీ రామమందిరంలో గురుపౌర్ణమి పూజలు


శ్రీకాకుళం కల్చరల్: ఏపీహెచ్‌బీ కాలనీలో షిరిడీసాయి వేషధారణలో..


శ్రీకాకుళం కల్చరల్: కాకివీధిలో భక్తులకు ప్రసాద వితరణ


శ్రీకాకుళం కల్చరల్:సత్యసాయి పెద్దమందిరంలో పాదపూజలు


శ్రీకాకుళం కల్చరల్: పాండ్రంగివీధిలో కామాక్షికి వెండి చీరతో అలంకరణ


శ్రీకాకుళం కల్చరల్: రాజరాజేశ్వరికి పూజలు

గురుపౌర్ణమి సందర్భంగా గురువారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రధానంగా షిరిడీ సాయిబాబా మందిరాల్లో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబాకు అభిషేకాలు చేశారు. అర్చకులు, పండితులు గురుపౌర్ణమి విశిష్టతను భక్తులకు తెలియజేశారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. అమ్మవారి ఆలయాల్లోనూ గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


శ్రీకాకుళం కల్చరల్: చిం దత్తక్షేత్రంలో గురుపాదుకా పూజ చేస్తున్న భక్తులు


ఎచ్చెర్ల: కుంకుమార్చనలు నిర్వహిస్తున్న భక్తులు

కూటమి ప్రభుత్వాన్ని ప్రజాకోర్టులో నిలబెడదాం



కూటమి ప్రభుత్వ మోసాలను తెలియజేసే క్యూఆర్ కోడ్‌ను విడుదల చేస్తున్న గొర్లె కిరణ్‌కుమార్

- ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి
- జి.సిగడాం మండల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కిరణ్


సమావేశానికి హాజరైన కార్యకర్తలు

జి.సిగడాం: కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టేందుకే 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ శ్రీకారం చుట్టిందని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎన్నికల ముందు కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ఈ ప్రభుత్వాన్ని ప్రజా కోర్టులో నిలబెట్టి నిలదీయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గురువారం జి.సిగడాంలోని బలిజ కల్యాణ మండపంలో పార్టీ శ్రేణులతో కలిసి మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్‌సిక్స్ తోపాటు 143 హామీలతో ప్రజలను మోసగించారని దుయ్యబట్టారు. ఏడాది పాలన పూర్తయినా ఏ ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించి వారిపై రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని మండిపడ్డారు. జగనన్నకు జనాలలో లభిస్తున్న ఆదరణను చూసి కూటమి నాయకులు తట్టుకోలేకపోతున్నారని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారని, వీటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జగనన్న హయాంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే లక్షా 50 వేల ఉద్యోగాలు కల్పించారని, కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమం, అభివృద్ధిని గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. అన్నదాత సుఖీభవ, వితంతు పింఛన్లు ఇస్తామని హడావుడి చేయడం తప్ప అమలు చేయడం లేదని మండిపడ్డారు. సుపరిపాలన అంటూ గ్రామాల్లోకి వెళ్తున్న కూటమి నాయకులను, కార్యకర్తలను ప్రజలు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు డోల వెంకటరమణ, ఎంపీపీ మీసాల సత్యవతి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల వెంకటరమణ, జిల్లా నాయకులు పిల్లల శివకుమార్, పేడాడ శ్రీరామమూర్తి, ఈసర్ల గోవిందరావు, నియోజకవర్గ స్థాయి అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

విద్యాభివృద్ధికి అందరి సహకారం అవసరం


రణస్థలం కళాశాలలో మాట్లాడుతున్న ఫర్మాన్ అహ్మద్‌ఖాన్


పైడి భీమవరంలో విద్యార్థిని అభినందిస్తున్న ఎంపీ అప్పలనాయుడు, ఎమ్మెల్యే ఎన్ఈఆర్

రణస్థలం/జి.సిగడాం/ఎచ్చెర్ల/గార/శ్రీకాకుళం న్యూకాలనీ: అత్యంత నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు పర్యవేక్షణలో ప్రభుత్వం విద్యనందిస్తోందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. రణస్థలం జూనియర్ కళాశాలలో గురువారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థులు, తల్లిదండ్రులకు దిశా నిర్దేశం చేశారు. పైడిభీమవరం హైస్కూల్లో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావులు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, పైడిభీమవరం హెచ్ఎం టి.శోభారాణి, కళాశాల ప్రిన్సిపాల్ జె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

- జి.సిగడాం మండలం దేవరవలస హైస్కూల్లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ఎన్ఈఆర్ పాల్గొన్నారు. మరుగుదొడ్ల సమస్యను సర్పంచ్ తిరుమరెడ్డి వెంకటరావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాధికారి చంద్రజీవన్, తహసీల్దార్ మహాదేవు సరిత, ఎంపీడీఓ గుంటముక్కల రామకృష్ణారావు, ఎంఈఓలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు, టీడీపీ అధ్యక్షులు రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- ఎచ్చెర్ల మండలం అల్లినగరంలో ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముద్దపు గౌతిమ, జక్కా నీలిచంద్రిక, చిన్ని ఢిల్లీశ్వరరావు, ఇజ్జు కావ్య, బందారు సుకన్య, పి.నందమోహనసాయిలను హాస్పిటల్ అండ్ ఇండస్ట్రీస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పీవీఎస్ రామ్మోహనరావు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పార్థసారథి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


అల్లినగరంలో విద్యార్థులకు అవార్డులను అందిస్తున్న రామ్మోహనరావు


అంపోలులో తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీపీ గొండు రఘురామ్


జి.సిగడాం మండలం పాలఖండ్యాంలో తల్లులకు పాదాభివందనం చేస్తున్న విద్యార్థులు


ముద్దాడ ప్రాథమిక పాఠశాలలో మాట్లాడుతున్న హెచ్‌ఎం తమ్మినేని నారాయణరావు


శ్రీకాకుళం ఉన్నత పాఠశాలలో పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో డిప్యూటీ ఈఓ ఆర్.విజయకుమారి, అతిథులు, ఎస్ఎంసీ కమిటీ, టీచర్లు

విద్యార్థిని అదృశ్యం

ఎచ్చెర్ల : బుడగట్లపాలెం గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక అదృశ్యమైందని తండ్రి గురువారం ఎచ్చెర్ల పోలీసులకు ఫిర్యాదుచేశారు. బాలిక కొయ్యాం జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. ఈ నెల 5న కాలేజీకి వెళ్లి అక్కడి నుంచి ధర్మవరం వెళ్తానని తల్లిదండ్రులకు చెప్పింది. ఎంతకీ తిరిగి రాకపోవడంతో తండ్రి పోలీసులను ఆశ్రయించాడు.